ప్రజాశక్తి

శుక్రవారం 9 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

ఆందోళనలో అన్నదాతలు

- కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరు
- వర్షాల భయంతో వేగంగా కోతలు
- తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉంటే నష్టమే..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాండూస్ తుపాన్ కారణంగా భారీవర్షాలు కురుస్తాయన్న అధికారుల ప్రకటనలో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. ముఖ్యంగా వరి రైతులు నష్టాలు తప్పవేమోనని భయపడుతున్నారు. జిల్లాలోని రేపల్లె సబ్ డివిజన్‌లో వేలాది ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి పంట చేతికొచ్చి కోతలకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో తుపాను కారణంగా వాతావరణం పూర్తిగా చల్లబడి చిరు జల్లులు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వేమూరు, అమర్తలూరు, భట్టిప్రోలు, రేపల్లె, చెరుకుపల్లి, చుండూరు తదితర ప్రాంతాల్లో వరి కోతలు జరుగుతున్నాయి. కోతకు వచ్చిన వరిపైరు తక్షణం కోసి నూర్పిళు జరిపి అమ్మకాలు జరపకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు తలెత్తాయి. ఇటీవల జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి తుఫాను కారణంగా కొన్ని రోజుల పాటు వరి కోతలు వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. కాని కోతకు వచ్చిన పైరును కోయకుండా అలానే ఉంచితే తుఫాను కారణంగా వీచే గాలులకు పైరు నేలమట్టమై.. తీవ్రంగా నష్టపోతామన్న ఆందోళనలో రైతులున్నారు. ఇప్పటికిప్పుడు వరి పైరు కోతలు జరిపినా తేమశాతం ఎక్కువగా ఉన్నందున రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరగవు. మిల్లర్లకు వచ్చిన ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులది. గడిచిన రెండేళ్లుగా కృష్ణా, పశ్చిమ డెల్టా కింద సాగు చేసిన వేలాది ఎకరాల్లోని వరి పంట ఆకాల వర్షాల కారణంగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఈ ఖరీఫ్‌లో ప్రారంభం నుంచి పకృతి రైతుకు అనుకూలించడంతో వరి పంట బాగానే చేతికొస్తుందని రైతులు భావించారు. ఎకరాకు 40 నుంచి 45 బస్తాల వరకు దిగుబడి వస్తుందని ఆశించారు. గడచిన రెండు వారాలుగా జరిగిన వరి కోతల్లో ధాన్యం దిగుబడులు బాగానే వచ్చాయి. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో సాగు చేసిన వరి విస్తీర్ణంలో సుమారు 90 వేల హెక్టార్లలో వరి పైరు

దూసుకొస్తున్న 'మాండూస్'

తుపాన్ కారణంగా శింగరాయకొండ మండలం, పాకలలో ఉధృతంగా ఉన్న అలలు

- రైతుల్లో 'తుపాన్' కలవరం
- పంటలు దెబ్బతింటాయని ఆందోళన
- సహాయక చర్యల కోసం ఒంగోలుకు చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుపాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ రెండ్రోజుల క్రితం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉంది. కలెక్టర్ దినేష్‌కుమార్ కోస్తా ప్రాంత అధికారులను అప్రమత్తం చేశారు. బాపట్ల జిల్లాలోనూ దీనిపై అక్కడ యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటోంది. 8వ తేదీ నుంచీ 10వ తేదీలోపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం సాయంత్రం వరకూ వర్షాలు కురవలేదు. తుఫానుగా మారే సమయంలో తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ప్రస్తుతం కొంత ఊరటగానే ఉంది. పరిస్థితులు ప్రతికూలంగా మారి భారీ వర్షాలు కురిస్తే పంటలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నీ పూతపిందె, కోతల దశలో ఉన్నాయి. ఇప్పుడు వర్షాలు కురిస్తే అన్ని రకాల పంటలకూ నష్టమేనని రైతులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకే పంటలు చాలా దెబ్బతిన్నాయి. దిగుబడిపైనా ప్రభావం చూపుతోంది. పత్తి ఎక్కువ నష్టపోయారు. మిర్చిలో తెగుళ్లు కొంపముంచుతున్నాయి. ఇప్పుడు వర్షాలు తోడైతే పంటలపై ఆశలు వదులుకోవాల్సిందనేని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఆయకట్టులో వరి సాగయింది. ఖరీఫ్‌లోనే 20 వేల హెక్లార్లకు పైగా సాగయింది. కోతల దశకు చేరింది. సాగర్ ఎగువ ప్రాంతాల్లో ముందుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో నూర్పిడి కూడా చేస్తున్నారు. వరికి నష్టమే. తడిస్తే ధాన్యం చెడిపోతుంది. గింజ కూడా చేతికి రాదు. పత్తి కూడా 46 వేల హెక్టార్లలో సాగయింది. ఇటీవల కురిసిన వర్షాలకు భారీగానే నష్టం జరిగింది. ఇప్పటికే రెండు, మూడు తీతలు జరిగాయి. ఇంకా కాయలున్నాయి. వర్షం పడితే పత్తిని పూర్తిగా వదులుకోవాల్సిందే. కంది కూడా 60 వేల నుంచి 70 వేల హెక్టార్లలో సాగయింది. ఇది కూడా పూత దశలో ఉంది. వర్షం పడితే పూత మొత్తం రాలిపోతుంది. శనగ కూడా ఇప్పటివరకూ 15 వేల హెక్లార్లలో వేశారు. లక్షలకుపైగా ఎకరాల్లో శనగ సాగు కావాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ముందుగా వేసిన చోట్ల పూత దశకు చేరింది. తుపాను వల్ల అంతా కుళ్లిపోయే ప్రమాదం ఉంది. మినుముపైనా ఆందోళన తప్పడం లేదు. ఈ పంట కూడా 15వేల హెక్లార్లలో వేశారు. పశ్చిమ ప్రాంతంలో పొదిలి చుట్టుపక్కల మండలాల్లో ఆశాజనకంగా ఉంది. పూత పిందె కాయ దశలో ఉంది. వర్షం పడితే మినుము చేతికి అందే పరిస్థితి ఉండదు. పొగాకు నాట్లు చాలా చోట్ల పూర్తయ్యాయి. మొక్కలు ఎదుగుదల దశలో ఉన్నాయి. ఆరుతడి పెడితే చాలు. వర్షం పడితే దెబ్బతింటాయి. రంగు మారుతుంది. మిర్చి పంటకూ నష్టం తప్పదు. ఇలా అన్ని రకాల పంటలకు తుపాను పెనుభూతం కానుంది. ప్రభావం లేకుండా తీరం దాటితే రైతులు బయటపడతారు. లేకుంటే భారీ మూల్యం తప్పదనే ఆందోళన ఉంది. ప్రస్తుతం తుపాను తీరం దాటలేదు. మరోవైపు మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లనీయడం లేదు. వేటను నిలిపేశారు. వాతావరణం మారింది. చలిగాలుల తీవ్రత పెరిగింది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. అధికారులు రెండు రోజులుగా 2లో

ఒంగోలుకు చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్‌తో మాట్లాడుతున్న డిఆర్‌ఒ

ఒంగోలు కలెక్టరేట్: మాండూస్ తుపాను కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు 19 మంది సభ్యులతో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎపీడీఆర్‌ఎఫ్ బందాలు ఒంగోలుకు చేరుకున్నాయి. జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసుతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం భేటీ అయ్యింది. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాకు కూడా మాండూస్ తుఫాను ప్రభావం ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.. జిల్లావ్యాప్తంగా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో 65-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని అధికారులు చెబుతున్నారు.. తుపాను రక్షణ, సహాయర చర్యల కోసం పది ఎన్డీఆర్‌ఎఫ్, ఎపిడిఆర్‌ఎఫ్ బందాలు ఒంగోలులో సిద్ధంగా ఉన్నాయి.

ఐదో తరగతికే గ్రాడ్యుయేట్ ఓటు

- 10వ తరగతి వారికీ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో చోటు..
- తహశీల్దార్ కార్యాలయంలో సిఐటియు నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలో శాసనమండలి గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టులో విచిత్రాలు బయటపడ్డాయి. మూడు శాఖల అధికారులు ప్రతిదీ పరిశీలించి.. తీసుకున్న అప్లికేషన్లలో వింతలు చోటు చేసుకున్నాయి. ఐదో తరగతి చదివిన వ్యక్తికి కూడా గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వచ్చింది. పదోతరగతి చదివిన వ్యక్తి పేరు కూడా జాబితాలో ఉంది. ఇలాంటివి అధికారుల తప్పిదమా..? లేక తెలుగుదేశం, వైసిపి నాయకులు ఇచ్చిన అప్లికేషన్లను అధికారులు కళ్లు మూసుకొని ఓకే చేశారా? అనే తేలాల్చి ఉంది. ఎమ్మెల్సీ ఓటర్ల లిస్టులో అవకతవకలపై గురువారం నాడు శింగరాయకొండ తహశీల్దార్ కార్యాలయంలో సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వి.మోజెస్ ఫిర్యాదు చేశారు.



506	AREEFA PATAN AREEFA PATAN	SULTHAN PATAN SULTHAN PATAN	8-484,CHUKKA SUDHAKAR ROAD,SINGARAYAKONDA 8-484,CHUKKA SUDHAKAR ROAD,SINGARAYAKONDA	FIFTH CLASS	JOB	20-08-1987	F	RLY0816324
507	KRANTHI KUMAR gorantla KRANTHI KUMAR GORANTLA	SRINIVASULU GORANTLA SRINIVASULU GORANTLA	8-494,singarayakonda,SINGARAYAKONDA 8-494,SINGARAYAKONDA, SINGARAYAKONDA	BTECH	farmer	12-06-1993	M	

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల జాబితాలో ఉన్న ఐదో తరగతే చదివిన వారి పేరు

శింగరాయకొండలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లిస్టులో ఐదో తరగతి చదివిన వారికీ, పదో తరగతి చదివిన వారికీ ఓటు హక్కు కల్పించారు. పూర్తి వివరాలతో సిఐటియు నాయకులు ఫిర్యాదు చేయటంతో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సైతం అవాక్కయ్యారు. ఓట్ల దరఖాస్తులు పరిశీలించిన వారిలో 2లో



దూసుకొస్తున్న 'మాండూస్'

(మొదటిపేజీ తరువాయి)

కోస్తా ప్రాంతాల్లో అప్రమత్తంగానే ఉన్నారు. జిల్లా అధికారులు కూడా పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారు. ఏదేమైనా ఈ కాలంలో వచ్చే తుపానులు వ్యవసాయానికి తీవ్ర నష్టం చేశాయి. గతంలో ఇదే జరిగింది.

ఎగసిపడుతున్న అలలు

శింగరాయకొండ: బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాను ప్రభావంతో సముద్రంలో అలలు ఎగసి పడుతున్నాయి.గురువారం తీరం దాటే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ చెప్పడంతో మత్స్యకారులు వలలో బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గురువారం ఉదయం నుంచి కూడా తుఫాను ప్రభావంతో చలిగాలులు మొదలయ్యాయి. గురువారం సాయం త్రానికి అలలు ఉధతంగా ఎగిసిపడుతున్నాయి. పాకల, ఊళ్ళపాలెం గ్రామ పంచాయతీలోని పల్లెపాలెం, చెల్లెమ్మ పాలెం, పోతయ్య పట్టపాలెం, క్రాంతినగర్, శాంతినగర్, దేవలంపల్లిపాలెం, బాయి వద్ద పల్లిపాలెం, గ్రామాల్లోని మత్స్యకారులు సముద్రానికి వేటకు వెళ్లకుండా ఇంటివద్దే ఉన్నారు. మెరైన్ పోలీసులు అప్రమత్తం చేయటంతో వేట నిలిపివేశారు. శింగరాయకొండ తహశీల్దార్ సిహెచ్.ఉషా తన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి.. అన్ని శాఖల అధికారులతో సమావేశమై అప్రమత్తం చేశారు. అందరికీ సెలవులు రద్దు చేస్తున్నామని.. గ్రామస్థాయిలో ఉన్న అధికారులు అందరూ గ్రామాల్లోనే ఉండాలని సూచించారు. మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి తుఫాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. **నిజాంపట్నం:** మండూస్ తుఫాను కారణంగా నిజాంపట్నం ఫిషింగ్ హార్బరులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసియున్నారు. కావున మత్స్యకారులందరూ అప్రమత్తంగా ఉండాలని మత్స్యశాఖ అధికారులు సూచించారు. ఎవరూ వేటకు వెళ్లవదని, తమ వలలను, బోట్లను, సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలన్నారు.

ఐదో తరగతికే 'గ్రాడ్యుయేట్' ఓటు

(మొదటిపేజీ తరువాయి)

మండల పరిషత్ అభివద్ధి కార్యాలయ సిబ్బంది, మండల విద్యా వనరుల కేంద్రం అధికారులు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఉన్నారు. ఈ మూడు శాఖల అధికారులు ప్రతి సంతకాన్నీ, సర్టిఫికెట్ ప్రతులనూ పూర్తిగా పరిశీలించి తీసుకున్నారు. ఆన్లైన్లో వచ్చిన అప్లికేషన్లో సైతం బిఎల్వోల ద్వారా విచారణ చేయించి తీసుకున్న అధికారులు ఐదో తరగతి, పదో తరగతి చదువుకున్న వారికి కూడా ఓటు హక్కు ఎలా ఇచ్చారనేది విచిత్రంగా ఉంది. చివరలో వైసిపి, తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థుల తరఫున ఏర్పాటుచేసిన కొంతమంది అధికారులపై ఒత్తిడి చేసి.. ఎలా అనర్హులవి జాబితాలో చేర్చి ఉంటారని తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. శింగరాయకొండ ఓటర్ లిస్టులో బూత్ నెంబర్ 84లో సీరియల్ నెంబర్ 506లో పఠాన్ ఆరిఫా అనే మహిళ ఐదో తరగతి చదివినట్లు ఓటర్ లిస్టులోనే ఉంది. బూతు నెంబర్ 84లో వరుస నెంబర్ 554లో మహమ్మద్ సర్దార్ అనే వ్యక్తికి ఓటర్ లిస్టులోనే పదో తరగతి అని ఉంది. వీటితో పాటు జాబితాలో కొందరి పేర్ల వద్ద ఫొటోలు లేకపోవడం, పురుషుల పేర్ల వద్ద మహిళలు ఫొటోలు ఉండడం.. లాంటివి చాలా తప్పులు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేసి.. తప్పులు లేకుండా ఓటర్ లిస్టును తయారుచేయాలని. సిఐటియు నాయకులు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది వినయ్‌కి వివరించారు. తహశీల్దార్ సిహెచ్.ఉషాకు సమస్యను వివరించి పరిష్కారం చేస్తామని వినయ్ హామీ ఇచ్చారు.

పాఠశాలలో చేర్చేందుకు ప్రత్యేక శిబిరం

త్రిపురాంతకం : బుద్ధి మాన్యత పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్చుకొనేందుకు ఆర్‌డిటి, డిఐడి సెక్టార్ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం శిబిరం నిర్వహించారు. పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలా పరిధిలోని బుద్ధి మాన్యత పిల్లలు వారి తల్లిదండ్రులు హజరయ్యారు. డిఐడి సెక్టార్ టెక్నికల్ డైరెక్టర్ యుగంధర్ మెంటల్డి, డిజేబుల్టీ కలిగిన ఆరు నుంచి పదమూడు సంవత్సరాల పిల్లలను పరిశీలించి అర్హులైన పిల్లలను పాఠశాలలో చేర్చించాలని సూచించారు.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-పెద్దారవీడు

జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సిఎం కావాలంటూ తిరుమల శ్రీవారి పాదాల నుంచి శ్రీశైలం సన్నిధి వరకూ కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి చేపట్టిన పాదయాత్రలో మండల వైసిపి అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్దగురవయ్య, జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి పాదయాత్ర పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే చీర్ల జగ్గిరెడ్డి చేపట్టిన పాదయాత్ర గురువారం మండల పరిధిలోని దేవరజుగట్టు నుంచి ప్రారంభమైంది. పాదయాత్రకు వైసిపి శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన అందిస్తున్న జగనన్నే మళ్లీ రాష్ట్రానికి కాబోయే సిఎం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకరశర్మ, వైస్ ఎంపిపి గుండారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచులు బెజవాడ ఆదాం, బలుసుపటి నాగరాజు, అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, ఎంపిటిసిలు ఉప్పలపాటి పెద్దకాశయ్య, దూదేకుల పకిరయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ శౌంరి నాగార్జునరెడ్డి, నాయకులు దుగ్గెంపుడి కొండారెడ్డి, వల్లెల ఈశ్వర్‌రెడ్డి, నందిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, రెలా రమణరెడ్డి, నరాల రామచంద్రయాదవ్, వల్లెల చెన్నారెడ్డి, సయ్యద్ ఖాజా, గుమ్మ అంకయ్య, మారంరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** కోనసీమం జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ చీర్లా జగ్గిరెడ్డి జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ తిరుపతి నుంచి శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర గురువారం దోర్నాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంటా గురువారెడ్డి, గుమ్మా యల్లేష్, జోగి వెంకట నారాయణ, చంద్రకాంత్ నాయక్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

పాదయాత్రలో పెద్దారవీడు మండల వైసిపి నాయకులు

అక్రమ లేఅవుట్లపై చర్యలు : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-కనిగిరి

అనధికార లేఅవుట్‌లు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్‌డిఓ సందీప్ కుమార్, తహశీల్దారు పుల్లారావు హెచ్చరించారు. కనిగిరి పట్టణం, మండల పరిధిలోని చాకిరాల, నందన మారెళ్ల, హాజీస్‌పురం, పేరం గుడికొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అనధికార లేఅవుట్లపై రెవెనూ అధికారులు చర్యలు చేపట్టారు. అనధికార లేఅవుట్లను గురువారం పరిశీలించి ప్లాట్లు హద్దురాళ్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు,రెవెన్యూ, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హద్దురాళ్లు తొలగిస్తున్న దృశ్యం

సమాచారం అందుబాటులో ఉండాలి : సిఐ

ప్రజాశక్తి -శింగరాయకొండ

గ్రామాల్లో జరుగుతున్న ప్రతి సమాచారాన్ని మహిళా పోలీసుల ద్వారా సేకరించాలని స్థానిక సిఐ దాచేపల్లి రంగనాథ్ తెలిపారు. సిఐ కార్యాలయంలో శింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళా పోలీసులు, ఎస్ఐలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ప్రతి విషయాన్ని మహిళా పోలీసులు ముందస్తుగా తెలుసుకొని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఫిరోజా, ఫాతిమా ,వెంకటేశ్వరావు, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో అన్నదాతలు

(మొదటిపేజీ తరువాయి)

కోతకు వచ్చినట్లు చెబుతున్నారు. వర్షాల భయంతో రైతులు విస్తారంగా వరి కోతలు చేపట్టారు. రోడ్ల మీద, అందుబాటులో ఉన్న మైదానానాల్లో ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. తుపాను వల్ల రానున్న వారం రోజుల పాటు బాపట్ల జిల్లాలో విస్తారంగా వర్షాలు పడతాయని చెబుతున్నారు. గాలులతో కూడిన వర్షం కారణంగా వరి పైరుకు తీవ్రమైన నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. దీంతో పైరు నేలకొరిగి ధాన్యం మొలకెత్తే పరిస్థితి ఉంది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాల్లో కొద్దిపాటి వర్షంపడినా నాణ్యత దెబ్బతింటుంది. ఈ కారణంగా రైతులు యంత్రాల ద్వారా కోతలు పూర్తి చేసి వెంటనే అమ్మకాలు జరిపేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు, మిల్లర్లు కల్లంలోనే ధాన్యం కొని తీసుకెళుతున్నారు. ధర తక్కువగా ఉన్నా రైతులకు మరో గత్యంతరం ఉండటం లేదు. వరి కోతల్లో జాప్యం జరిగితే భారీ వర్షం పడితే ఈ మాత్రం కూడా ధాన్యంకు ధర లభించదేమో అనే భయం రైతులను వెంటాడుతోంది.

సమస్యలు పరిష్కరించాలి

పొదిలి : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. కనిగిరి ఆర్‌డిఓ ప్రదీప్ కుమార్‌తో కలిసి గృహ నిర్మాణాలపై అధికారులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమీక్షించారు. మండల పరిధిలోని చింతగుంపల్లి, రామాపురం, తలమళ, కాటూరివారి పాలెం , కొత్తపాలెం గ్రామాలలో జగనన్న కాలనీల ఏర్పాటుకు ఉన్న సాంకేతిక సమస్యలు, ఇరత కారణాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో తహశీల్దారు భాగ్యలక్ష్మి, ఆర్‌ఐ సుబ్బారావు, సర్వేయర్ బ్రహ్మం పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MAHAMED ABDULLA BAIG** (Old Name), **S/o Mahammad Jilani Baig**, D.No.37-1-160(123), Islampeta-2 Line, Ongole, Prakasam Dist., A.P., India. I have changed my name from **MAHAMED ABDULLA BAIG** to **MAHAMMAD ABDULLA BAIG** (New Name). Henchforth i will be known as **MAHAMMAD ABDULLA BAIG** will be applicable for all purposes.

CHANGE OF NAME

I, **SODA BRAHMA CHARY S/o. Late Pitchaiah Achary**, aged 41 years, residing of D.No.33-055-115, Sri Nagar 1st lane , Kurnool Road, Ongole Town, Prakasam District, Andhra Pradesh. I have taken advice from an Astrologist & Numerologist as per his advice, I decided to change my Name from **SODA BRAHMA CHARY to SODA VEERA BRAHMA CHARY S/o Late Pitchaiah Achary.** Henceforth I will be known and called as **SODA VEERA BRAHMA CHARY S/o Late Pitchaiah Achary** will be applicable for all purposes.

CHANGE OF NAME

I, **ELURI ANANTHA LAXMI** (old name) R/o H.No.2-132-64, Main Bazar, konanki Bapatla District, Andhra Pradesh- -523260, INDIA and bearing passport nember **K1841605** (Issued at Hyderabad on 28-02-2012) have corrected my name from **ELURI ANANTHA LAXMI** (old name) to **ELURI ANANTHA LAKSHMI** (new name) Henceforth my name should be regarded as **ELURI ANANTHA LAKSHMI** for all purposes.

IN THE COURT OF THE Ist ADDITIONAL DISTRICT JUDGE, ONGOLE

EP.NO: 17/2021

A.R.C.NO. 820/2014

Between:
M/S Shriram City Union Ltd.,Ongole Rep by its Divisional Executive/G.P.A Holder .....D.H.R

V/s

Ch.venkata Krishna Rao & Others ... J/D.RS

To
1.Ch. Pramila W/o: Ch. Venkata Krishna Rao, R/o: D.No: 338/21/c, Sivaji Nagar, M.M. Road, Near SSN Degree College, Ongole, Prakasam District.
Present she is a R/o: Lalaji Medicals, Samatha Nagar, Kurnool Road,ongole, Prakasam District.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తము తేది : 16-12-2022 వాయిదా ఉన్నది. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లాయరు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా తీర్మానించబడునని తెలియచేయడమైనది

ఇట్లు
PASUMARTHY SRIDHAR
Advocate, ONGOLE

నోటీసు

అండర్ ఆర్డర్ 5 రూలు 20 ఆఫ్ సివిల్ ప్రొసీజర్ కోడ్.
శ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO: 18/2020

కనమర్లపూడి శ్రీకాంత్ బాబు ...వాది
వర్సెస్
వేమా రాజేంద్రబాబు మరియుఒకరు...ప్రతివాదులు
టు,
డి1) వేమా రాజేంద్రబాబు, తండ్రి రామమూర్తి,
కేరాఫ్ వక్కలగడ్డ మల్లికార్జునరావు,
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, నాయుడు వీధి,
ఎస్.బి.ఐ ఎటిఎం ఎదురు, పాతబస్‌స్టేషన్ (దోర్నాల)
సెంటర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా. గారికి,

పై నంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తే: 27-12- 2022 దిన ఉదయం గ. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని లేదా మీ ప్లీడర్ ద్వారా కానీ హాజరయి మీకు కల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షముననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ : 27-12-2022

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)
ఎంవి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ :9490729398

గౌరవ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP NO: 18/2022

ఇన్

OS NO : 70/2021

మద్రిపూడి హరిబాబు ...డి.హెచ్.ఆర్.
వర్సెస్
బండ్లమూడి శ్రీనివాసరావు ..... జె.డి.అర్.

To
బండ్లమూడి శ్రీనివాసరావు, తండ్రి లేటు
బాలకోటయ్య @ కోటయ్య
R/o డోరు నెం : 3-67, చెల్లెమ్మ తోట,
టంగుటూరు గ్రామం & మండలం
ప్రకాశం జిల్లా - 523274

పై నంబరును ఇ.పి లో డి.హెచ్.ఆర్ డిక్రీ బాకి రాబట్టుకొనుటకు మీ పై దాఖలు చేసి సదరు ఇ.పి లో మీ ఆస్తులను జప్తు కోరుచూ పిటిషను దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు. ఆర్డరు 21 రూలు 54 ఆఫ్ సి.పి.సి మీ నోటీసు నిమిత్తం తే. 23-12-2022 ది కి వాయిదా వేసియున్నారు. కావున పైన కనబరిచిన తేదిన ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు. వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా గాని హాజరై పై పిటీషను లో మీ ఆక్షేపణలు తేలియజేయని యెడల సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 23-12-2022
ఒంగోలు
తేదీ: 06-12-2022 ఇట్లు

పర్వతరెడ్డి వెంకటేశ్వరరావు
షేక్ సందాని
మత్తేబం శ్రీనివాసరాజు
న్యాయవాదులు,ఒంగోలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాజీ సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-పంగులూరు

జాతీయ రహదారిపై కోనంకి ఫ్లైఓవర్ పైన జరిగిన ప్రమాదంలో మండలంలోని రామకూరు గ్రామ మాజీ సర్పంచ్, మానం సుబ్బారావు కుమారుడు మానం రంగారావు(47) గురువారం మధ్యాహ్నం మరణించాడు. బుధవారం రాత్రి, మార్టూరులో జరిగిన ఒక వివాహానికి హాజరై, రాత్రి 8.30 గంటల సమయంలో రామకూరు గ్రామానికి, మోటార్ సైకిల్‌పై వస్తుండగా ప్రమాదం జరిగింది. మోటార్ సైకిల్‌పై వెనుక వైపున రంగారావు కూర్చోగా, వేరే వ్యక్తి మోటర్ బైక్‌ను నడుపుతున్నాడు. కోనంకి ఫ్లైఓవర్‌పై వెళుతూ, డౌన్‌లోకి వచ్చే సమయంలో ముందు వైపు వెళుతున్న వాహనం బ్రేక్ వేయడంతో, వెనుకున్న మోటార్ సైకిల్ కూడా సడన్ బ్రేక్ వేశారు. దీంతో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరూ పడిపోయారు. ఈ ప్రమాదంలో మోటర్ బైక్ నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా,

మానం సుబ్బారావును ఓదార్చుతున్న అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ (ఇన్‌సెట్‌లో) మానం రంగారావు (ఫైల్)

వెనుక కూర్చున్న రంగారావు తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే రంగారావును మార్టూరులోని హాస్పిటల్ తీసుకెళ్లి, అక్కడ నుంచి గుంటూరులోని ఉదయ్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిందని, ఇక లాభం లేదని, ఇంటికి తీసుకు వెళ్ళమని చెప్పడంతో రంగారావును రామకూరు తీసుకువచ్చారు. గురువారం మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో ఆయన ప్రాణాలు విడిచాడు. గ్రామంలో వ్యవసాయం చేస్తూ, తండ్రి మనం సుబ్బారావుకు చేదోడువాదోడుగా, సహకారం అందిస్తూ ఉంటాడు. రంగారావుకు భార్య అనురాధ, కుమారుడు రామ్ చరణ్, కుమార్తె యశస్విని ఉన్నారు. రంగారావు మృతదేహాన్ని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సందర్శించి, నివాళులర్పించారు. కుమారుడిని కోల్పోయి విలపిస్తున్న మానం సుబ్బారావును ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఢీకొన్న రెండు కార్లు

కార్లు ఢీకొని ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం దరిశి రోడ్డు ఇటుక బట్టీల సమీపంలో ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొనగా వాటిలో ప్రయాణిస్తున్న ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన ముగ్గురు, పర్చూరు మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన మరో కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి వీరిలో సుకన్య మరో చిన్నారికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులు అందరికీ ప్రథమ చికిత్స అందించారు. అసలు ప్రమాదానికి కారణం అతి వేగంగా రెండు కార్లు ప్రయాణిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. ఈ ప్రమాదంలో కార్లు దెబ్బతిన్నాయి. క్షతగాత్రులను ఒంగోలు, నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అర్జీలను పరిశీలిస్తున్న డీఈఈ గురవయ్య

విద్యుత్ అదాలత్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ అదాలత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గత కొద్ది రోజులుగా మండల పరిధిలోని వలపర్ల-ద్వారకపాడు గ్రామంలో కాలం చెల్లిన మీటర్లను మార్చకపోవడంతో అధిక మొత్తంలో విద్యుత్ బిల్లు రావడంతో గ్రామస్తులు మార్టూరులోని ఎడిఎ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో ఆందోళన చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. గురువారం మార్టూరు డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరపు గురవయ్య తన కార్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన విద్యుత్ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ 27 మందికి మీటర్ రీడింగ్‌లో ఏర్పడిన తప్పులను సరిచేశామని, మరో 20 మంది మీటర్లు పని చేయకపోవడంతో వాటిని తొలగించి కొత్తమీటర్లు తమ సిబ్బందితో బిగించామన్నారు. విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొననివారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏపిసిపిడిసిఎల్ ఏఓ తలతోటి శ్రీనివాసరావు, ఏఈ నన్నపనేని శ్రీనివాసరావు, సిబ్బంది స్థానిక సర్పంచ్ తాళ్లూరి బ్రహ్మయ్య, సిపిఎం నాయకులు బత్తుల హనుమంతరావు, గఫూర్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం భవనానికి భూమిపూజ

ప్రజాశక్తి-నిజాంపట్నం

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు భూమి పూజ చేస్తున్న దృశ్యం

మండలంలోని పల్లపట్ల గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనం నిర్మించేందుకు గురువారం ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల వెంకట హరినాథ్‌బాబు, జడ్పిటిసీ నర్రా సుబ్బయ్య, భూమి పూజ నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజల ఆరోగ్యం సంరక్షించేందుకు గ్రామస్థాయి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మోపిదేవి సోదరుడు వెంకట హరినాథ్ బాబు తెలిపారు. గ్రామ ప్రజలకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేందుకు ఈ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గంగుల వెంకట రత్నప్రసాద్, కుచినకూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పందరబోయిన భాస్వపునరావు, రేపల్లె నియోజకవర్గంలోని ప్రముఖ వైద్యులు ప్రకాశరావు, పంచాయతీ రాజ్ ఏఈ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'చెత్త' ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు

మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-కొమరోలు

'ఇదేం ఖర్మ రాష్టానికి'లో నాయకులు

చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా 6వ రోజు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి కొమరోలు మండలం, రాజుపాలెం పంచాయతీలోని, రౌతుపల్లె గ్రామంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ గోడి ఓబుల్ రెడ్డి, గుర్రం కష్ణబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ అజెండా: ఎమ్మెల్యే అన్నా

ప్రజాశక్తి-గిద్దలూరు

'గడప గడపకూ'లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రధాన అజెండా అని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని సంజీవరాయునిపేట సచివాలయం పరిధిలోని దంతెరపల్లి గ్రామంలో నిర్వహించిన 76వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు ఇంటి వద్దకే అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మరోసారి జగనన్న ను ముఖ్య మంత్రి గా చూసుకోవాలంటే మీ ఆశీర్వాదాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధు సూధన్ యాదవ్, సర్పంచ్ ఎస్ రాజమ్మ, వైసీపీ నాయకులు యర్రం వెంకట రామిరెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని అనంతపురం అమరావ తి హైవే రోడ్‌లో గురువారం రాత్రి చోటుచేసు కుంది. రాచర్ల మండలం గుడిమెట్ట గ్రామానికి చెందిన షేక్ రెహమాన్(32) పట్టణంలో పంచర్ షాపు నిర్వహిస్తున్నాడు. అయితే పట్టణం నుండి తిరిగి ఇంటికి వెళ్లు సమయంలో ఎస్సార్ పెట్రోల్ బంక్ సమీపంలోని చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడ ఉన్న స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

విజయభాస్కర్‌రావుకు నివాళి

ప్రజాశక్తి-వేటపాలెం

మాట్లాడుతున్న నాయకులు

ప్రజా ఉద్యమాల్లో యారాసు విజయభాస్కర్ చురుకుగా వ్యవహరించే వారని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ రామానగర్‌లో యారాసు విజయభాస్కర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు చేనేత ప్రజాతంత్ర కార్మిక సంఘం నాయకులు పింజల భూషణ బాబు అధ్యక్షతన వహించారు. ఈ సభలో సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు కామ్రేడ్ డివిఎన్ స్వామి, లలిత కుమారి, సిపిఎం, సిపిఐ నాయకులు బాబురావు, వెంకట్రావు, చేనేత ప్రజాతంత్ర కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వార్శికోట సుబ్బారావు, కూరపాటి కోటయ్య, దొంతు వాసు, ఏఐఎఫ్‌టియు నాయకులు ఎంఎస్ సాయి, ఏఐటియుసి నాయకులు బి సామేలు, హేతువాద సంఘం నాయకులు రామ్ మనోహర్ లోహియా ప్రసంగించారు. ఈ సభలో ప్రధాన వక్తగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు డివిఎన్ స్వామి మాట్లాడుతూ చేనేత వృత్తిరక్షణకు, మజూరి పెంపుదలకు జరిగిన ప్రతి ఉద్యమంలో కార్మికులను కదిలించటంలో ప్రముఖ పాత్ర వహించారు. కమ్యూనిస్టు రాజకీయాల వారసత్వంగా అమరులు ఏరాసు సుబ్రహ్మణ్యం, పింజల వెంకట సుబ్బారావు స్ఫూర్తితో కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వామ్యం చేశారు. రైతాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, రామ్ నగర్ మహిళల బహిర్భూమి కబ్జాకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటాలలో క్రియాశీలక పాత్ర వహించారు. సభలో మిగతా ఉపన్యాసకులు అందరూ కామ్రేడ్ భాస్కర్‌తో ఉద్యమ అనుభవాలను పంచుకొని వారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నలతోటి బాబురావు పాల్గొన్నారు.

తాళం పగులకొట్టిన హుండీ

పోలేరమ్మ గుడిలో చోరీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల్ నగర్‌లో ఉన్న పోలేరమ్మ గుడిలో దొంగలు పడ్డారు. గురువారం నాడు ఉదయాన్నే పూజలు చేసేందుకు వెళ్లగా గుడిలో గందరగోళం నెలకొనడంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఫిరోజా ఫాతిమా పోలేరమ్మ గుడిని సందర్శించారు. గుడి వద్ద ప్రతిరోజూ రాత్రి లైట్లు ఆర్పి వస్తుంటామని, దొంగలు గుడి బయట ఉన్న హుండీని పగలగొట్టినట్లు తెలిపారు. సుమారు పదివేల రూపాయల వరకు నగదు ఉంటాయని తెలిపారు. పోలేరమ్మ గుడిలో గ్రామస్తులు సీసీ కెమెరా ఏర్పాటు చేసుకున్నప్పటికీ కరెంటు స్విచ్‌లు ఆపివేయటంతో ఆ సీసీ కెమెరాలు కూడా పనిచేయలేదు. ఆకతాయిల వల్లనే ఇలా జరిగి ఉంటుందని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కొల్లూరు

కే దుర్గాప్రసాద్, బి వినోద్ బాబు

యుటిఎఫ్ కొల్లూరు మండల శాఖ నూతన కార్యవర్గం గురువారం సాయంత్రం స్థానిక యుటిఎఫ్ కార్యా లయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గంలో నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కే దుర్గాప్రసాద్, బి వినోద్ బాబు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు జే వినయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ పక్షాన ఉపాధ్యాయులందరూ నిలబడాలని ఆకాంక్షించారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కొల్లూరు మండల శాఖను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెవి శ్రీనివాసరావు, సీనియర్లు బి పరిశుద్ధరావు, ఎన్‌వి రాంబాబు, తిరుమలరావు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న సూరగాని లక్ష్మీ నరసింహారావు దంపతులు

సుబ్బారెడ్డిని కలిసిన 'సూరగాని' దంపతులు

ప్రజాశక్తి-చీరాల: టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో గురువారం ఏపీ బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, చీరాల 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నరసింహారావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమం విజయవంతం గురించి, పలు అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన సురగాని లక్ష్మిని ఆయన అభినందించారు. రాష్ట్ర బీసీల నాయకురాలిగా బిసిలకు ఎనలేని సేవలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని, పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం బీసీ కార్యక్రమానికి విజయవాడ చేరుకొని బస చేసిన కడప మేయర్ కె సురేష్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. వారి వెంట పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ

కొత్తపేట జడ్పీ హైస్కూల్‌లో తనిఖీ

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ సందర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు నాగవర్ధిని నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదును పరిశీలించారు. పాఠశాల సమస్యల గురించి విద్యార్థులు ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద పౌష్టిక ఆహారం నాణ్యతను పరిశీలించి నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట పంచాయతీ సచివాలయం సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ సరోజిని

ఓటును నమోదు చేసుకోవాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-చీరాల

ఓటు నమోదు ప్రక్రియలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని చీరాల ఆర్డీవో సరోజిని అన్నారు. గురువారం ఆమె ఇంజనీరింగ్ కళాశాలలో చీరాల, వేటపాలెం తహశీల్దార్లు ప్రభాకర్‌రావు, సంధ్యశ్రీలతో కలిసి ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరూ ఓటు నమోదు దరఖాస్తు ధృవీకరణ పత్రాలను పూర్తిచేసి ఓటు హక్కును పొందాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో సుమారు 3వేల ఓటు నమోదు ధ్రువీకరణ పత్రాలను స్వీకరించారు. ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ఓటు నమోదు ధృవీకరణ పత్రాలను పలువురు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

బాధితుల్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అద్దంకి

కొరిశపాడు మండలంలోని పి గుడిపాడు గ్రామంలో పంటలకు పెట్టుబడులు పెట్టి దెబ్బతిన్న కారణంగా అప్పుల బాధ తాళలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు విజయరావు, వెంకటసుబ్బారావు కుటుంబ సభ్యులను శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఇంటి పెద్దను అప్పులే చంపాయని వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతూ తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని శాసనసభ్యుల ఎదుట గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ..అద్దంకి నియోజకవర్గంలో దాదాపుగా 25 మంది రైతులు పంటలు నష్టపోయి అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్నారని, ఇలాంటి ఘటనలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. దాదాపుగా 25మంది రైతులు చనిపోగా కేవలం ఆరేడు మందికి మాత్రమే పరిహారం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పి గుడిపాడు గ్రామంలో అందరూ చిన్న సన్నకారు రైతులేనని, పెట్టుబడులు పెట్టి నష్టపోయి అప్పుల బాధతో రైతు గుండె పగిలి చనిపోయే పరిస్థితి నేటి వైసిపి ప్రభుత్వంలో నెలకొందని తెలిపారు. అప్పుల బాధ తాళలేక చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.7 లక్షల సాయం అందిస్తానన్న ప్రభుత్వం ఈ రోజు పంట నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పార్టీలు అంటగట్టి నిబంధనల పేరుతో ప్రభుత్వం సహాయం అందించడంలో వివక్ష చూపడం అన్యాయమని అన్నారు. రైతులు పంట చేతికి రాకపోగా పెట్టిన పెట్టుబడిలకు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు

రైతు వెంకటసుబ్బారావు, విజయరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం సాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందుగా మేలుకొని రైతుకు భరోసా కల్పించినట్లయితే నేడు రైతుకు ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. రైతులు పెద్దఎత్తున రూ.3 నుంచి రూ.5 వడ్డీకి తెచ్చి, కొంతమంది పెళ్ళాం పుస్తెలు తాకట్టు పెట్టి మరీ పంటలు వేశారని, పంటల బీమా సొమ్ము చెల్లింపు, పంటనష్టం వివరాలు, రైతులకు చేసే సాయం గురించి ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని అన్నారు. 2019-20 సంవత్సరాలకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ కింద ప్రభుత్వ చెల్లించాల్సిన రూ.1,302 కోట్లను సకాలంలో చెల్లించకపోవడం వల్ల, రైతులు రూ.1800 కోట్ల వరకు నష్టపోయారన్నారు. 2020-21కి సంబంధించి రైతుల తరపున క్రాప్ ఇన్సూరెన్స్ తాలూకు రూ.1,030 కోట్లు కట్టాల్సి ఉంటే, రూ.33.26 కోట్లు అడ్వాన్స్‌గా చెల్లించినట్లు ప్రభుత్వం చెప్పింది. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో నేలపై కూర్చొని నిలదీస్తేగాని, రూ.590 కోట్ల బీమా సొమ్ము చెల్లించేందుకు జగన్ ప్రభుత్వానికి చలనం రాలేదన్నారు. పంటనష్టం జరిగి, రైతులు తీవ్రంగా నష్టపోయాక అడ్వాన్స్‌లు కడితే, రైతులకు ఎలా న్యాయం జరుగుతుందో సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని గుర్తు చేశారు. రైతులకు అన్యాయం చేస్తామంటే టీడీపీ చూస్తూ ఊరుకోదని, రైతుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. సాక్షి పత్రికలో 12వందల కోట్లు రూపాయలు చెల్లించామని ప్రకటన ఇచ్చి, తీరాలెక్కలు చూస్తే 920 కోట్లు చెల్లించారంటే రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అప్పుల భారంతో మళ్లీ సాగుకు అప్పు చేయలేక రైతులు పురుగుల మందు తాగి తనువు చాలించడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదని అన్నారు. రైతు రథం, ఎన్టీఆర్ జలసిరి వంటి పథకాలను రద్దు చేశారని, డ్రిప్ ఇరిగేషన్ పథకం అటకెక్కిందని, వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ నిలిచిపోయిందని తెలిపారు. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని అన్నారు. సున్నా వడ్డీ మాదిరిగా ఉచిత విద్యుత్‌ను నీరుగార్చేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో ఎక్కువ రైతు కుటుంబాలపై అప్పులున్న రాష్ట్రాల్లో ఏపీకి ప్రథమ స్థానం ఉందన్నారు. ఇప్పటి వరకు సుమారు 2,112 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బతకాలన్నా.. రైతన్నలు బాగుపడాలన్నా వైసిపిని గద్దె దించాలని పిలుపునిచ్చారు.

జాతీయ నాయకుడికిచ్చే గౌరవం ఇదేనా?

సిపిఎం అగ్రనేత 'మోటూరు' విగ్రహాన్ని కప్పేసిన ఫ్లెక్సీలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రజాశక్తి సంపాదకులు, సిపిఎం అగ్ర నాయకులు రేపల్లె ప్రాంత తొలి శాసనసభ్యులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు స్వగ్రామం వెల్లటూరు. ఉమ్మడి గుంటూరు జిల్లా, భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ఓ రైతు కుటుంబంలో జన్మించిన ఆయనకు సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకత్వం వెల్లటూరు ప్రధాన సెంటర్లో గ్రామస్తుల సహకారంతో ఆయన విగ్రహాన్ని నిర్మించారు. ఇదే ప్రాంతంలో వరుసగా టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. కానీ ఎన్టీఆర్, వైఎస్సార్ విగ్రహాలకు లేని వివక్ష ఇక్కడ మోటూరు విగ్రహానికి కనిపిస్తోంది. ఆ రెండు విగ్రహాలు రహదారి వెంట రాకపోకలు సాగించేవారికి బాహాటంగా కనిపిస్తూనే ఉన్నాయి. కానీ మోటూరు విగ్రహం మాత్రం ఏ ఒక్కరికీ కనిపించకుండా వివిధ రకాల ఫ్లెక్సీలు, వ్యాపార దుకాణాలలో చుట్టుముట్టి అక్కడ విగ్రహం ఉన్నట్లు కూడా కనిపించని రీతిలో దర్శనం ఇస్తున్నాయి. ఈ విగ్రహం చుట్టూ సుమారు 10 అడుగులకు పైగా రచ్చబండ ఏర్పాటు చేసి ఉంది. నిత్యం గ్రామస్థులు, వృద్ధులు, నాయకులు ఈ రచ్చబండపై సేదదీరుతుంటారు. అలాంటిది అక్కడ ఎవ్వరూ అడుగుపెట్టే పరిస్థితి లేకుండా ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే గ్రామంలో పుట్టి పెరిగి సిపిఎం అగ్రనేతగా ఉన్న కామ్రేడ్ మోటూరు విగ్రహం కనిపించకుండా చేయటం సరికాదని పేర్కొంటున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు

వెల్లటూరులో మోటూరు విగ్రహానికి అడ్డుగా కట్టిన ఫ్లెక్సీలు

చర్యలు తీసుకొని విగ్రహాన్ని చుట్టుముట్టిన అడ్డంకులను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం: ఎమ్మెల్యే ఏలూరి

10న చీరాల చంద్రబాబు సభను జయప్రదం చేయండి: ఎంఎం కొండయ్య • రాష్ట్ర ప్రజలు సంతోషంగా లేరు: ఎమ్మెల్యే డోల

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం రాజ్యం ఏలుతోందని ప్రజలందరూ ఐక్యమత్యంగా దోపిడీ వైసిపి పాలనను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈ నెల 10వ తారీఖున చీరాల గడియార స్తంభం సెంటర్లో జరగబోయే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం ఆయన చీరాల నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య, కొండేపి ఎమ్మెల్యే శ్రీ బాల వీరాంజనేయ స్వామిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చేతకాని ప్రభుత్వం, నిద్రపోతున్న ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తూ మద్యం దుకాణాలు తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలను సొమ్మును దోపిడీ చేస్తూ పబ్బం గడుపుకుంటూ చోద్యం చూస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక కుంభకోణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టీ పట్టనట్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

వ్యవహరిస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం అక్రమార్కులకు దోచిపెడుతోందని అన్నారు. ఈ విధానాలన్నిటినీ ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న జరగబోయే చంద్రబాబు బహిరంగ సభకు చీరాల నియోజకవర్గ ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు బహిరంగ సభ, రోడ్ మ్యాప్ ఏర్పాట్లను పరిశీలించి టిడిపి నేతలతో కొద్దిసేపు ముఖ్య విషయాలపై చర్చించారు.

చంద్రబాబు పర్యటన ఇలా..: ఎమెల్యే ఏలూరి

బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన ఈ విధంగా కొనసాగుతుందని బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఏలూరు సాంబశివరావు మీడియాకు తెలిపారు. 9వ తారీకు బాపట్ల జిల్లాలో మధ్యాహ్నం 2 గంటల నుంచి రోడ్‌షో ప్రారంభం అవుతుంది. 5 గంటలకు బాపట్ల ప్రధాన కోడలు బహిరంగ సభ ప్రారంభం కానుంది. రాత్రికి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో బస చేస్తారు. అదేవిధంగా 10వ తారీకు ఉదయం దళితులు, పలు సామాజిక వర్గాల వారితో మరియు విద్యార్థులతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాల నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటల సమయంలో చీరాల గడియార స్తంభం సెంటర్‌కు చేరుకొని బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడనున్నట్లు ఆయన తెలియజేశారు.

పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్

- సిఎమ్‌డి పద్మ జనార్ధన్ రెడ్డి

- గ్రోత్‌సెంటర్‌లోని జ్యోతి గ్రానైట్, జ్యోతిక్వార్ట్జ్ సర్ఫేసెస్ పరిశ్రమల సందర్శన

జ్యోతి గ్రానైట్, జ్యోతిక్వార్ట్జ్ సర్ఫేసెస్ పరిశ్రమలో పరిశీలన చేస్తున్న సిఎమ్‌డి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-గ్రోత్‌సెంటర్

పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని ఎపి సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పారిశ్రామిక రంగాల సంతప్తి కార్యక్రమంలో భాగంగా గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్‌లోని జ్యోతి గ్రానైట్, జ్యోతి క్వార్ట్జ్ సర్ఫేసెస్ పరిశ్రమలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి గ్రానైట్ పరిశ్రమంలో ఏర్పాటు చేసిన విద్యుత్ పరికరాల నిర్వహణ, భద్రత వ్యవస్థ,సేఫ్టీ పనులను నిశితంగా పరిశీలించారు. అనంతరం పద్మ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరకు పరిశ్రమలకు నాణ్యమైన 24/7 విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి సాధించడానికి పరిశ్రమలకు నాణ్యమైన, సురక్షితమైన విద్యుత్ సరఫరా ముఖ్యమని సిఎమ్‌డి తెలిపారు. విద్యుత్ సరఫరాలో లోటు పాట్లు, పారిశ్రామిక వేత్తల నుంచి విలువైన సూచనలు,సలహాలు నిమిత్తం ముఖ్యమంత్రి సూచనల మేరకు మీట్ ది కస్టమర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గుళ్ళాపల్లి ఎస్ఇజెడ్‌లో జ్యోతి గ్రానైట్ పరిశ్రమలోని విద్యుత్ సరఫరా విభాగాలను తమ నిపుణులైన ఇంజినీరింగ్ సిబ్బందితో కలసి సందర్శించి యాజమాన్యం నుంచి సలహాలు, సూచనలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలకు, వ్యవసాయ రంగాలకు మెరుగైన, నాణ్యమైన సరఫరా విద్యుత్ లైన్ లాస్ లేకుండా సుమారు రూ.2 వేల కోట్లతో ఆర్‌డిఎస్‌ఎస్ పథకం అమలు కోసం టెండర్లు పిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని లోపాలు సరిదిద్ది అవసరమైన ప్రాంతాలలో నూతన పరికరాలు ఏర్పాటు చేసి చిన్న,మధ్య,భారీ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమల విద్యుత్ సరఫరా ద్వారా ఎనర్జీ సేల్స్ పెరిగి విద్యుత్ సంస్థ లాభాలు గడించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం జ్యోతి గ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ సిఎండి పద్మ జనార్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కె సత్యనారాయణ, ఇఇ మస్తాన్ రావు, ఎడి మోహనరావు, ఇఇ కరీం, ఎఇ రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీ నిబంధనల ప్రకారం ..

పలు దుకాణాలు తొలగిస్తాం : కమిషనర్

దుకాణదారులతో మాట్లాడుతున్న కమిషనర్

ఒంగోలు సబర్బన్ : రోడ్డు మార్జిన్‌లు ఆక్రమించి వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలు త్వరలో తొలగించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తుకుంటున్న వారితో కమిషనర్ ఛాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న దుకాణాలను తొలగించాని తమకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా రోడ్డు మార్జిన్‌ను ఆక్రమించి వ్యాపారాలు చేసుకునే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. 123 మంది రోడ్డు మార్జిన్‌లను ఆక్రమించి చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నట్లు తమ సర్వేలో తేలిందన్నారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులు మాట్లాడుతూ వీధులే తమ జీవనాధారం కాబట్టి తమకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని కమిషనర్‌ను కోరారు. అందుకు కమిషనర్ సమ్మతం తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడి చిరు వ్యాపారుల ఉపాధి దెబ్బతినకుండా ఆక్రమణలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె వెంకటేశ్వర్లు, టిపిఎస్ శివప్రసాద్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బాలినేని

శంకుస్థాపనలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 34వ డివిజన్ పరిధిలోని లాయర్‌పేట, రాజీవ్‌నగర్, సుజాతనగర్ ప్రాంతాల్లో గపడ గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా..?లేదా..? అని ఆరా తీశారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ...వారి యోగక్షేమాలు తెలుసు కుంటూ బాలినేని శ్రీనివాసరెడ్డి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, 34వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు,కార్పొరేటర్ తాడి కృష్ణలత, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం....

34వ డివిజన్‌లో కొత్తగా చేపట్టిన, చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం శంకు స్థాపన, ప్రారంభోత్సవం చేశారు. తొలుత లాయర్‌పేట పద్మాలయ బేకరి నుంచి బైపాస్ వరకూ రూ.30లక్షలతో నిర్మించతలపెట్టిన డ్రెయినేజీకి శంకుస్థాపన చేశారు. అనంతరం బైపాస్‌లో రూ. 60లక్షలతో నిర్మించనున్న భారీ డ్రెయిన్‌కు శంకుస్థాపన చేశారు. రూ. 37లక్షలతో సుజాతనగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రోడ్లను బాలినేని ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె.మాల్యాద్రి, స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు పాల్గొన్నారు.

త్రిపురాంతక స్వామి ఆలయంలో అన్నదానం

సంతనూతలపాడు రూరల్ : స్థానిక త్రిపురాంతకస్వామి ఆలయంలో అయ్యప్ప, భవానీ, శివ, వెంకటేశ్వరస్వామి మాలధారణ దారులకు ఎస్ఐ బి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. గత అక్టోబర్ 31 నుంచి దాతల సహకారంతో గురుస్వామి కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాలధారణదారులకు అన్నదానం నిర్వహిస్తున్నారు.

ఎస్ఎస్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టాలి

గండిని పరిశీలిస్తున్న గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండల పరిధిలోని నడిగడ్డ మంచినీటి పథకం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గండి పడిన ప్రాంతాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. అనంతరం గాలి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ 15 గ్రామాల ప్రజలకు సాగర్ జలాలు అందించేందుకు రూ. 30 కోట్లతో నిర్మించిన నడిగడ్డ మంచినీటి పథకానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి రూ. 1.80 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అయితే అవి అనువుగాని ప్రాంతంలో నిర్మించడం వల్లే చెరువుకు గండి పడిందన్నారు. మరమ్మతులు చేసినప్పటికీ తిరిగి గండి పడే అవకాశం ఉందన్నారు. నాసిరకం పనులు మూలంగానే ఇలా జరిగిందన్నారు. గండి పడడానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం నిధులను రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మంచినీటి ఎద్దడి తల తెత్తకుండా తగు చర్యలు తీసు కోవాలన్నారు.

14 నుంచి క్రికెట్ టోర్నమెంట్

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని ఎబిఎం యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుంచి రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుబ్బు, కిశోర్, చైతు, లారెన్స్, భరత్ గురువారం తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 50,116, రెండో బహుమతిగా రూ. 30,116, మూడో బహుమతిగా రూ. 20,116 కప్పు, మ్యాన్ ఆఫ్ ద సీరీస్ అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9440036326, 7981325182 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేస్తున్న దృ,శ్యం

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా హడాక్ కమిటీ సభ్యులు సింగరాజు మారుతి బాబు, సుభాని అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా కార్యదర్శి డి, ఆశాలక్ష్మి, కార్యదర్శిగా టి. అజయకీర్తి కోశాధికారిగా కె. విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు షేక్ జానీ బాషా, గురువర్ధిని పాల్గొన్నారు

మాజీ సర్పంచితో మాట్లాడుతున్న పివి. శేషయ్య

కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-కనిగిరి

మండల పరిధిలోని కొత్త ఏరువారిపల్లి హరిజన కాలనీని సిపిఎం జిల్లా నాయకులు పివి.శేషయ్య గురువారం సందర్శించారు. 22 సంవత్సరాల క్రితం కాలనీ నిర్మాణం జరగగా ఇంతవరకు కాలనీలోకి వచ్చేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవటంతోగ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ మాజీ సర్పంచి దమ్ము మాలకొండయ్య శేషయ్య దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డు సౌకర్యం లేనందున గ్రామంలోకి వచ్చేందుకు 2 కిలోమీటర్ల దూరం తిరిగిరావాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, దమ్ముబాలయ్య పాల్గొన్నారు.

నూతన దంపుతలను ఆశీర్వదిస్తున్న నాయకులు

వివాహ వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

మండల పురిధిలోని పాకల క్రాంతి నగర్‌లో వాయల తిరుపాలు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మదాసి వెంకయ్య, ఒంగోలు పార్లమెంటరీ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, పాకల గ్రామ కన్వీనర్ కేశవరపు కష్ణారెడ్డి, రోశయ్య , తిరుపాలు వెంకటేశ్వర్లు ,భాస్కర్ రెడ్డి, రాఘవులు, వైసిపి నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వాదించారు.

వరుడిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే స్వామి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే స్వామి

జరుగుమల్లి : మండలపరిధిలోని గొంగటిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బొజ్జా మాల్యాద్రి కుమారుడు లీలా భానుప్రసాద్ వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పాల్గొని వరుడు లీలా భానుప్రసాద్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనరు పోకూరి రవీంద్రబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్ రెడ్డి, బత్తిన పూర్ణ, కొమ్మాలపాటి కృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కొండపి :** మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుండపనేని మల్లికార్జునరావు కుమారుడు వెంకట భరత్ కుమార్ వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని వరుడు భరత్ కుమార్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుండపనేని రామూర్తి నాయుడు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి.రామయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి పిండి పంపిణీ

దర్శి : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9,917 మంది విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు వారి అందించిన రాగిపిండి, బెల్లం గురువారం అందజేశారు. ఒక్కొక్క విద్యార్థికి కిలో రాగిపిండి, కిలో బెల్లం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె. రఘురామయ్య, ట్రస్టు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

పెద్దారవీడు : మండల పరిధిలోని పుచ్చకాయల పల్లి గ్రామంలోనున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల అకడమిక్ మానిటరింగ్ కమిటీ బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బోధన, పాఠ్యప్రణాళికలను, డైరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ప్రగడ శ్రీనివాసులు, అకడమిక్ మానిటరింగ్ కమిటీ బృందం పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం : ఎంఇఒ

యర్రగొండపాలెం : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు ఫేజ్-1, ఫేజ్-3 పాఠశాలలకు పాఠశాల నిర్వహణ ఫండ్ ఎస్ఎంఎఫ్ ద్వారా మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి యాప్ ద్వారా అప్‌లోడ్ చేసినట్లు ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల ఆధారంగా సుమారు రూ. 50 వేల నుంచి రూ. 7 లక్షల వరకూ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల ద్వారా అంచనాలు వేయించి అప్‌లోడ్ చేయించినట్లు చెప్పారు. తొలుత వేగినాటి కోటయ్య నగర్, కేజీబీవీ, మినీ గురుకులం, గురుకులం, జూనియర్ కాలేజీ, వైపాలెం ఎస్‌టి పాఠశాలలను ఎంఇఒ సందర్శించారు. నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇ తిమ్మారెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనిల్, సిఆర్‌పి కోటేశ్వరరావు, కేజీబీవీ ఎస్ఒ తిరుమలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

పెద్దదోర్నాల : మండల పరిధిలోని యడవల్లి పాఠశాలను ఎంఇఒ మస్తాన్ నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్లు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొద్దు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కాశయ్య, బాలకష్ణ నాయక్, ఇస్మాయిల్, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి- కొత్తపట్నం

2023- 24 సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపిడిఒ పి. సుజాత తెలిపారు. అభివృద్ధి ప్రణాళికల తయారీపై అధికారులకు, ఉద్యోగులకు నాలుగు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవరోజు గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు, గ్రామ సచివాలయ, మహిళా పోలీసులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికల తయారీలో వైద్య శాఖ, అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి గ్రామం ఆరోగ్యవంతమైన గ్రామంగా అభివద్ధి చెందాలన్నారు. వైద్య శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల సమాచారం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య ,మండల వైద్యాధికారి డాక్టర్ వైష్ణవి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ మల్లేశ్వరి , ఎపిఒ రత్న జోత్స్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికల తయారీపై నిర్వహిస్తున్న శిక్షణా తరగుతులు గురువారం నాటికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎంపిడిఒ ప్రసాద్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలు తయారీ చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉండే సచివాలయ, ఇతర

కొత్తపట్నంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సుజాత

రంగాల సిబ్బంది పూర్తి సమాచారం జిపి డిపి ప్రణాళికలో పొందుపరచాలన్నారు. మంగమూరు హైస్కూల్ ఉపాధ్యాయురాలు యోగ ట్రైనర్ స్వర్ణ శ్రీ ధ్యానము, యోగాసనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి. విజయ మెడికల్ ఆఫీసర్ నాగరాజు, ఎఒ పావని ,, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆదిలక్ష్మి, యోగ ట్రైనర్ సుకన్య, రిసోర్స్ పర్సన్స్ పద్మనాభం నెహ్రూ, వెంకట్రావు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారీ చేయడంతో అంగన్‌వాడీలది కీలక పాత్ర అని ఎంపిడిఒ వై.శ్రీనివాసరావు తెలిపారు. 2023-2024ఆర్థిక సంత్సరానికి పంచాయతీల అభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి ప్రణాళికల తయారీపై మూడో రోజు శిక్షణా తరగుతల్లో భాగంగా గురువారం అంగన్‌వాడీలు, ఎఎన్ఎం,ఉపాధి హామీ పథకం సిబ్బంది, మహిళా పోలీసులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ కె. బాలకోటయ్య, సుభాషిణి పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండలపరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళికపై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు గురువారం నాటికి మూడవరోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ కల్పన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశధ్యమెరుగుదల పట్ల శ్రద్ధవహించి ప్రజలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంగవాడీలు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికల తయారీపై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు మూడో రోజుకు చేరాయి. ఎంపిడిఒ నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను డిఎల్‌డిఒ సాయి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిడిపి ప్రణాళికపై సచివాలయం సిబ్బంది, ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, బొమ్మలాపురం, నల్లగుంట్ల, యడవల్లి, కటకానిపల్లి, వై చెర్లోపల్లి, దోర్నాల సచివాలయం సిబ్బంది, ఫ్రంట్ లైన్ వర్కర్స్ పాల్గొన్నారు. **పొదిలి :** గ్రామాల సమగ్ర అభివద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఒ కష్ణ తెలిపారు. గమండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని విభాగాల అభివద్ధికి అవసరమైన ప్రణాళికలను సర్పంచులతో కలిసి చర్చించి తయారుచేసే బాధ్యత కార్యదర్శులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ జైనులబ్ధిన్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలపరిధిలోని వెంగళాయపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయ, ఆర్‌బికె భవనాలను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనను ప్రజలకు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. అనంతరం మండల పరిధిలోని దివాకరపురం, మిట్టపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వెంగళాయపల్లి దళిత కాలనీకి చెందిన కొందరు వైసిపిలో చేరారు. వారికి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జఘన్య, ఎంపిటిసిలు చెరుకూరి సతీష్‌కుమార్, భూమిరెడ్డి కొండారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, తహశీల్దారు ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ డివి.రమణారెడ్డి, ఎపిఒ గడ్డం రాంబాబు, ఇఒఆర్‌డి డి.నాగమల్లేశ్వరి, సర్పంచుల సంఘం మాజీ నాయకుడు కేలం సుదర్శనం, ఏరువ నరసింహం, మాజీ సర్పంచి మేకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పుతున్న ఎమ్మెల్యే

పొదిలి :ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే సచివాలయ వ్యవస్థ లక్ష్యమని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని కొండాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖమంత్రి జగన్ మెహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హమీలను అమలు చేస్తూ దేశంలోనే సంక్షేమ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారన్నారు. ఈకార్యరకమంలో ఎంపిడిఒ శ్రీకృష్ణ, ఎఒ జైనులాబ్ధిన్, ఆర్ఐ సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, నాయకులు గుంటూరి పిచ్చిరెడ్డి, పేరం కోదండ రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా మార్ట్ భవనంలో పరిశీలిస్తున్న పీడీ

మహిళా మార్ట్ భవనం పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ భవనాన్ని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బడుగు బాబూరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నూతన భవనం, అందులో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 15న మహిళా చేయూత మార్ట్‌ను ప్రారంభించేందుకు కృషి చేయాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, మార్ట్ లో ఇతర అన్ని సంస్థల కంటే తక్కువ ధరల్లోనే వస్తువుల ధరలు లభించనున్న నేపథ్యంలో మహిళా ప్రయోజనాలను దష్టిలో పెట్టుకొని మార్ట్ ను వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం బెజ్జం రమేష్ బాబు, స్త్రీ నిధి సీనియర్ మేనేజర్ శ్రీనివాసరావు, వెలుగు సిసి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మస్తాన్ నాయక్ మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిం చాలన్నారు. జగనన్న విద్య కానుకలో మండలంలో 92 శాతం విద్యార్థుల బయోమెట్రిక్ పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థుల బయో మెట్రిక్‌ను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి - గిద్దలూరు

యూనిసెఫ్ మరియు సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగర పంచాయతీ కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ వై.రామకష్ణ ఆధ్వర్యంలో గురువారం వాష్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం, ప్లాస్టిక్ పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, రీసైకిలింగ్ విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై సార్డ్స్ కోఆర్డినేటర్ సునీల్ కుమార్ శిక్షణ ఇచ్చారు. అనంతరం వైస్ చైర్మన్లు ఆర్‌డి.రామకష్ణారావు, కాతా దీపికా ప్లాస్టిక్ వినియోగం వల్లే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పిస్తూ ముద్రించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో

పోస్టర్లను విడుదల చేస్తున్న వైస్ చైర్మన్లు ఆర్‌డి రామకష్ణ, కాతా దీపికా

నగర పంచాయతీ కో ఆప్షన్ నెంబర్ మస్తాన్ వలి, కౌన్సిలర్లు, గిద్దలూరు సిటీ మిషన్ మేనేజర్ ప్రసాద్, కమ్యూనిటీ ఆర్గనైజర్ మైమున్నిసా, పట్టణ వీధి విక్రయదారుల సంఘం అధ్యక్షుడు పగడాల వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు జయరావు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు వైద్యం కరువు

- డాక్టరు లేనందువల్లే ఎద్దు మృతి
- బాధిత రైతు శ్రీనివాసరావు ఆవేదన

ప్రజాశక్తి-పంగులూరు

'పంగులూరు పశువుల హాస్పిటల్‌లో డాక్టర్ లేనందువల్లనే నా ఎద్దు చనిపోయింది. డాక్టర్ గనక ఉంటే, నా ఎద్దు బతికుండేది' అని పంగులూరు గ్రామానికి చెందిన రైతు మారబత్తిన శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసరావు ఎద్దు గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. 80 వేల రూపాయల విలువచేసే ఎద్దు చనిపోవడం వలన తన జీవనాధారం పోయిందని శ్రీనివాసరావు ఆవేదన చెందుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం-మూగజీవికి శాపం" అన్న శీర్షికతో వారం క్రితం ప్రజాశక్తిలో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. వారం రోజుల నుంచి సరైన వైద్యం అందక ఎద్దు మృతి చెందింది. మూడు రోజుల క్రితం ఎద్దుకు రక్త పరీక్షలు చేయించగా, విషాహారం తినిందని, రక్త కణాలు బాగా పడిపోయాయని పరీక్షల్లో తేలిందని శ్రీనివాసరావు

చనిపోయిన ఎద్దు

తెలిపారు. శ్రీనివాసరావు కుటుంబం పూర్తిగా ఎద్దుల వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తోంది. సెంటు భూమి లేక ఎద్దుల వ్యవసాయాన్ని నమ్ముకున్నారు. ఇప్పుడు ఒక ఎద్దు మరణించడంతో, వ్యవసాయం ఎలా చేయాలని కుటుంబం ఆవేదన చెందుతోంది. పంగులూరు పశువైద్యశాలకు, గత కొద్ది కాలంగా రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం వలన పశువులకు సరైన వైద్యం అందరం లేదని, పంగులూరు గ్రామ రైతులు తెలుపుతున్నారు. రెగ్యులర్ డాక్టర్లు లేకపోవడం, పశువులను సరిగా చూడలేకపోవటం వలన వైద్యశాలకు వచ్చే రైతుల సంఖ్య తగ్గింది. వైద్యం కావాల్సి వస్తే ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోందని రైతులు తెలిపారు. కేవలం డాక్టర్ లేకపోవడం వల్లనే ఎద్దు మరణించిందని, వెంటనే రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. మండలంలోని చందలూరు, పంగులూరు పశువైద్యశాలలకు డాక్టర్లు లేరని, దీనివలన పశువులకు వైద్యం సక్రమంగా అందడం లేదని అన్నారు. వెంటనే డాక్టర్లను నియమించి, మంచి మందులను అందుబాటులోకి తీసుకురావాలని రామారావు కోరారు.

శాశ్వత భూ హక్కు, భూ రక్షణ పథకం పుస్తకాల పంపిణీ చేస్తున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య

భూ హక్కు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలం ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం సమగ్ర భూసర్వే పుస్తకాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణ చైతన్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మండల తహశీల్దారు, పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ హోదాలలో ఉన్న వైసీపీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-నిజాంపట్నం

మండలంలోని వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో గురువారం మండల వ్యవసాయ అధికారి వారి అధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి వారు శాఖ పరమైన రివ్యూ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ రైతులకు పిఎం కిసాన్ నగదు తమ ఖాతాలలో జమ కావాలంటే తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని అన్నారు. తుఫాన్ హెచ్చరిక ఉన్న కారణంగా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం నూర్చిన వెంటనే ఆర్‌బికె ద్వారా, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ద్వారా గిట్టు బాటు ధరకు అమ్ముకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి వాగోలు బుష్ మాట్లాడుతూ ఆర్‌బికెలలో మినుములు, పెసలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని కోరారు. విఎఎలు, ఎంపిఇఒలు రైతులకు అందుబాటులో ఉండి వారికి తగు జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు, ఎంపిఇఒలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

ఉత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

శత జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు ఇంకొల్లులో జరుగుతున్న సందర్భంగా కరపత్రాలను మాజీ శాసన సభ్యులు ఈదర హరిబాబు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 18వ తేదీ నుంచి ఇంకొల్లులో ఆహ్లాద వాతావరణం నెలకొంటుందన్నారు. వేలాది మంది ప్రదర్శనలు వారం రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రదర్శనలు ఉంటాయన్నారు. 18వ తేదీన వినుకొండ శ్రీ దత్త వెంకటేశ్వర కోలాట సమాజం వారిచే కోలాట ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రారంభ సభలో పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ పర్చూరు ఇన్‌ఛార్జి రావి రామనాథంబాబు, జడ్పీటీసీ సభ్యులు భవనం శ్రీలక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి బండారు అనూష, సర్పంచ్ ఏజర్ల ప్రసన్న సైమన్‌బాబు పాల్గొంటారన్నారు. రాత్రి 7 గంటలకు ప్రార్థన గీతంతో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని హరిబాబు కోరారు. కరపత్రాల ప్రారంభ కార్యక్రమంలో కొల్లూరి నాయుడమ్మ, జెట్టి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రవీంద్ర, వి అనంతరామయ్య, కరి కమలేశ్వరరావు, వై దాసు, ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యోగాసనంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

యోగాలో ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగాసనంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కాటూరు లక్ష్మీనారాయణ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నకిరేకల్ మండలం కల్లకుంట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదీన జరిగిన పోటీలలో పాఠశాల 6వ తరగతి విద్యార్థులు అండర్14 విభాగంలో కొతారపు సంపత్ బాపట్ల జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించగా చింతకింద దోలా పూర్ణచందు స్టాండ్ బైగాలో ఎంపికైనట్లు తెలిపారు. కాగా వీరు త్వరలో విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

పంగులూరులో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆ సంఘం సీనియర్ నాయకుడు పోతుగంటి ఆదంసాహెబ్ గురువారం ఉదయం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా, ప్రతి గ్రామంలోనూ సంఘం కార్యకర్తలు జెండాను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు రాయని వినోద్ బాబు, తలపనేని రామారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడి, పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు. వివక్షకు వ్యతిరేకంగా, కూలి కోసం, భూమి కోసం, గూడు కోసం, సామాజిక హక్కుల కోసం, పోరాటం చేసిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. సంఘం ద్వారా అనేకమంది నాయకులుగా ఎదిగారని చెప్పారు. వీటన్నిటిని స్ఫూర్తితో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఆ సభలు విజయవంతం కావాలని కోరుతూ గ్రామాల్లో సంఘం జెండాలు ఎగరేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమాబీ, సాయి, గార్లపాడు మస్తాన్, మట్టిపాటి పిచ్చా సాహెబ్, నందవరపు కమల్, నందవరపు అల్లియ్య, జజ్జన హనుమంతరావు, తానికొండ సుధాకర్, వెలుగోటి ఆదం సాహెబ్, నందవరపు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మంచి భవిష్యత్తు: డాక్టర్ బాబూరావు

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులందరూ విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో అభ్యసించాలని విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్య పడుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబురావు అన్నారు. గురువారం వేటపాలెం మండలం అక్కయ్య పాలెం, కొత్తపేట, యానాది కాలనీ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వంట తయారు చేసేందుకు షెడ్డు లేక వారు పడుతున్న ఇబ్బందులను గ్రహించి షెడ్డును త్వరలోనే రోటరీ క్లబ్ ద్వారా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిహెచ్ బాల వెంకటేశ్వరావు, రామకృష్ణ, తిరుమల శెట్టి లక్ష్మి ప్రతాప్, హెచ్‌ఎం పి శ్రీనివాసులు, సిహెచ్ పద్మావతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న రోటరీ అధ్యక్షులు డాక్టర్ బాబురావు

ఆటలు ఆడుతున్న వికలాంగులు

వికలాంగులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-చీరాల

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న చైతన్య మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకన్నబాబు మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతులక వారోత్సవంలో భాగంగా మన వికాస కేంద్రంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు డ్రాయింగ్, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ తదితర ఆటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించామని, ఈ ఆటల పోటీలు వారిలో మనో ధైర్యాన్ని నింపేందుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైనికుల కుటుంబాలకు

ఆర్థిక చేయూత అభినందనీయం

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-టంగుటూరు

సైనికుల కుటుంబాల ఆర్థిక చేయూత అందిచేందుకు పేస్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు నడుం బిగించడం అభినందనీయ మని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 50 మంది ఎన్‌సీసీ విద్యార్థులు మరణించిన సైని కుల కుటుంబాల కోసం విరా ళాలు సేకరించారు. మాజీ సైని కులు, మరణం పొందిన సైనికులు, వికలాంగ సైనికుల కుటుంబాలకు కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు సేకరించిన విరాళాలను అంద జేస్తారు. ఈ సందర్భంగా స్థానిక సైనిక సం క్షేమ శాఖ నుండి కలెక్టరేట్ వరకు కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విరాళాల సేకరణ, ర్యాలీలో పాల్గొన్న పేస్ విద్యార్థుల సేవలను అభినందిస్తూ కళాశాల ఎన్‌సీసీ ఏఎన్‌ఓ ఎ.పృథ్వీకృష్ణకు కలెక్టర్ దినేష్ కుమార్‌తో పాటు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తదితరులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, ఏఓ ఎం రమణబాబు పాల్గొన్నారు.

ఏఎన్‌ఓ పృథ్వీకృష్ణతో కలెక్టర్ కరచాలనం

'చెకుముకి' సంబరాలను జయప్రదం చేయండి

జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 11న జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైన్స్ సంబరాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్, జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ లు హాజరవుతారన్నారు. పిల్లల్లోని సజనాత్మక శక్తిని వెలికి తీయటం, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ స్థాయిల్లో నిర్వహించబడుతున్న చెకుముకి సైన్స్ సంబరాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. నవంబర్ 18, 28 తేదీలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లోని 8,9,10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయి, మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి పరీక్షలలో ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల విభాగాలలో మొదటిస్థానం పొందిన ముగ్గురు విద్యార్థులతో కూడిన 57 బృందాలు, ఈనెల 11న జరుగనున్న జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా జంగారెడ్డిగూడెంలో జరిగిన ప్రదర్శనలో ప్రకాశం జిల్లా నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ప్రకాశం జిల్లా నుంచి 21 మంది ప్రతినిధులు హాజరైనట్లు జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలియజేశారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

10న 'మతోన్మాదం..'పై చర్చావేదిక

కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మతోన్మాదులు, అయోధ్యలోని బాబ్రీ మసీదును కూల్చేసి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎల్‌బిజి భవన్‌లో 'మతోన్మాదం-రాజ్యాంగ విలువలు, ప్రజలపై ప్రభావాలు' అనే అంశంపై ఈ నెల 10న జరిగే చర్చా వేదికను జయప్రదం చేయాలని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఏవి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎనిమిదన్నర ఏళ్లుగా పిఎం నరేంద్రమోడీ దేశ ప్రధానిగా రాజ్యమేలుతున్నారని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని మతోన్మాదులు మరింత రెచ్చిపోతున్నారన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, సార్వభౌమత్వం వంటి రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్నారన్నారు. కులాలు, మతాలకతీతంగా రాజ్యాంగం ఏర్పడితే బిజెపి ఆ రాజ్యాంగాన్ని కాల రాస్తోందన్నారు. కార్మికుల హక్కులను హరిస్తున్నారని, 44 చట్టాలను 4 లేబర్‌కోడ్‌లుగా మార్చారన్నారు. ఇటువంటి అంశాలను చర్చించేందుకు ఈనెల 10న మతోన్మాదం-రాజ్యాంగ విలువలు, ప్రజలపై ప్రభావాలు అనే అంశంపై జరిగే చర్చా వేదికలో ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు. చర్చా వేదికలో ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా నాయకులు యాసిన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడారు. అనంతరం చర్చా వేదిక కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు శేషయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న డికెఎం రఫీ

10న మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా మహాసభ

ప్రజాశక్తి-మార్కాపురం

ఎపి మధ్యాహ్న భోజన కార్మికుల యూనియ్ మహాసభ ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతుందని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫి విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజా సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలోరఫి మాట్లాడారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర నాయకురాళ్లు రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కల్పన హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి రూబెన్, యూనియన్ అధ్యక్షులు ఎం లక్ష్మి, టి గురునాథం, కుమారి పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

ఒంగోలులోని డిఆర్‌ఎంఎం మున్సిపల్ హైస్కూల్లో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17, 14 విభాగాలలో ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు గురువారం జరిగాయి. ఈ ఎంపిక ప్రక్రియలో అండర్ 17 బాలుర విభాగంలో మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో సెంట్రల్ క్రైమ్ పోలీస్ సిబ్బంది కోసం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ వెదుళ్ళపల్లి పోలీస్‌స్టేషన్ దగ్గరలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను పునర్‌నిర్మాణం చేసి..దానిలో బాపట్ల జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు, చీరాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీకాంత్ , రేపల్లె సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ టి. మురళీకష్ణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ, శ్రీకాంత్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రెస్‌క్లబ్ సేవలు అభినందనీయం

సబ్ కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం లోని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభి నందనీయమని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధ వన్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఒంగోలు కిమ్స్ వైద్య శాల ఆధ్వర్యంలో జర్నలిస్టు కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సబ్ కలెక్టర్ మాధవన్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ గురువారం ప్రారంభించారు. ఈ శిబిరంలో ఇసిజి, షుగర్, బిపి, కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ పరీక్షలకు సంభందించి ఆపరేషన్‌లు, పరికరాలు అవసరమైన యెడల ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు 50 శాతం రాయితీపై కల్పించనున్నట్లు డాక్టర్ రామాంజనేయులు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు కె.రామకష్ణ, అధ్యక్షులు డి.మోహన్‌రెడ్డి, సెక్రటరీ వెన్నా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సేతు మాధవన్

రోడ్డు దాటుతున్న భారీ కొండచిలువ

పొట్టిసుబ్బయ్యపాలెం తీరం వద్ద భారీ కొండచిలువ

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని పొట్టిసుబ్బయ్య పాలెం సముద్ర తీరప్రాంతంలో భారీ కొండ చిలువ సంచరిస్తోంది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. గురు వారం సోషల్ మీడియాల్లో కొండచిలువ రోడ్డు దాటుతున్న దృశ్యాలు హల్‌చల్ చేశాయి. ఈ దృశ్యాలపై స్థానిక అధికారులు ఎలాంటి సమాచారం అందలేదంటున్నారు. ఇక్కడ యాభై ఎకరాల్లో నిర్మించిన సన్‌రైజ్ పక్కనే మరో ప్రవేట్ రిసార్ట్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. టిప్పర్లు ఎర్రమట్టిని సుదూర ప్రాంతాల నుండి తీసుకొని వచ్చి ఇక్కడ నిర్మాణాలకు వాడుతున్నారు. టిప్పర్ల ద్వారా కొండచిలువ ఇక్కడికి వచ్చి ఉండొచ్చని స్థానికులంటున్నారు.

తాడేపల్లిలో గురువారం జరిగిన వైసిపి జిల్లాల ఇన్‌ఛార్జులు, సమన్వయకర్తల సమావేశంలో ముందుగా మాజీ సిఎం వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

- ప్రజాశక్తి, ఒంగోలు